క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే పర్యటన

ధారూరు: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆనంద్ ఆదివారం ధారూరు మండలంలో పర్యటించనున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజునాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. హరిదాస్‌పల్లి, చింతకుట,ధారూరు, కుక్కింద, నర్సాపూర్, గడ్డమీది గంగారం, అల్లాపూర్, అంపల్లి, కుమ్మర్‌పల్లి, మైలారం, తరిగోపుల, నాగ్‌సాన్‌పల్లి గ్రామాల్లో సీసీరోడ్ల ప్రారంభం, జీపీ భవనాలు, అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన తదితర అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు.

కాంగ్రెస్‌ను బలపర్చండి



గ్యారంటీ పథకాలను వివరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మోమిన్‌పేట: గ్యారంటీ పథకాలతో వస్తున్న కాంగ్రెస్ పార్టీని బలపర్చాలని ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజొద్దీన్ కోరారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా శనివారం పార్టీ నాయకులతో కలిసి కరపత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకటించిన పథకాలను అమలు చేస్తుందని, దానితో పాటే రూ.2లక్షల రుణమాఫీ, సాగుకు పెట్టుబడి సాయం అందజేస్తుందని వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. ఇందులో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు బాగ్దాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ పటేల్, మండల ఉపాధ్యక్షుడు హజీ, నాయకులు వాజిద్, తాజ్, ఖలీల్, మోసిన్, తౌఫిక్ ఉన్నారు.

అర్హులకు దక్కని గృహలక్ష్మి, దళితబంధు

ధారూరు: కమీషన్లు ఇచ్చేవారికే ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులుగా ఎంపిక చేస్తున్నారని అంబేడ్కర్ సంఘం నాగారం యువజన నాయకుడు సుకుమార్, శ్రీనివాస్, వెంకటయ్యలు ఆరోపించారు. ఈ మేరకు శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నిరుపేదలను గృహలక్ష్మి, దళితబంధు పథకాలకు ఎంపిక చేయాల్సి ఉండగా.. స్థానిక నేతలు అనర్హులను ఎంపికచేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కమీషన్లకు పాల్పడే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, అసలైన లబ్ధిదారులను ఎంపిక చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఇదే విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

పరిగి తహసీల్దార్‌గా ఆనంద్‌రావు

పరిగి: పరిగి తహసీల్దార్‌గా ఆనంద్‌రావును నియమిస్తూ కలెక్టర్ నారాయణరెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న దానయ్య దుద్యాలకు బదిలీ అయ్యారు. దుద్యాలలో విధులు నిర్వహిస్తున్న ఆనంద్‌రావును పరిగికి బదిలీ చేశారు.

జొన్న విత్తనాల పంపిణీ

పెద్దేముల్: రైతులు జొన్న పంటను సాగు చేసుకోవాలని తాండూరు వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ శేఖర్ సూచించారు. శనివారం పెద్దేముల్ మండలం హన్మపూర్ గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల ఏడాదిగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. తాండూరు జొన్న-1 రకం గురించి రైతులకు వివరించారు. అనంతరం జొన్న విత్తనాలను పంపిణీ చేశారు. ఇందులో ఏఓ నజీరొద్దీన్, ఏఈఓ స్వాతి, హరీశ్‌చందు, రైతులు ఉన్నారు.

సరిహద్దులో చెక్‌పోస్టు



మోమిన్‌పేట: మేకవనంపల్లిలో పోలీస్ చెక్‌పోస్టు

మోమిన్‌పేట: సాధారణ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దులో చెక్ పోస్టును ఏర్పాటు చేశామని ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధి మేకవనంపల్లిలో సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల సరిహద్దులో చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చెక్‌పోస్టు వద్ద జిల్లాలోకి వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తామన్నారు. నిషేధిత వస్తువుల సరఫరా, అక్రమంగా మద్యం, నగదు తరలింపుపై నిఘా ఉంటుందన్నారు.

కర్ణాటక సరిహద్దులో

దౌల్తాబాద్: కర్ణాటక సరిహద్దున చంద్రకల్ గ్రామం వద్ద కొడంగల్ సీఐ రాములు, దౌల్తాబాద్ ఎస్ఐ రమేష్‌కుమార్ గ్రామ స్టేజ్ దగ్గర చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో మద్యం, నగదు అక్రమ రవాణాను అరికట్టేందుకే చెక్ పోస్టును ఏర్పాటు చేశామన్నారు. నిత్యం వాహనాలను సోదాలు చేస్తామని పేర్కొన్నారు. ఇందులో ఏఎస్ఐ ముత్తురాజు సిబ్బంది ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



మర్పల్లి: బూచన్‌పల్లిలో క్రీడాకారులకు కిట్లను అందజేస్తున్న సర్పంచ్

- శారీరక దారుఢ్యానికి దోహదం
- మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకే క్రీడా ప్రాంగణాలు
- చదువుతో పాటు ఆటల్లో రాణించాలి
- స్పోర్ట్స్ కిట్ల పంపిణీలో ప్రజాప్రతినిధులు

దోమ/మర్పల్లి/ధారూరు: క్రీడలు శారీరక దారుఢ్యానికి, మానసికోల్లాసానికి దోహదపడతాయని, యువత చదువుతో పాటు క్రీడలపై మక్కువ చూపాలని ప్రజాప్రతినిధులు అన్నారు. శనివారం జిల్లాలోని పలు మండలాల్లో సర్పంచులు, ఎంపీపీలు యువతీయువకులకు క్రీడా పరికరాలను అందజేసి మాట్లాడారు. ఆటలతో క్రమశిక్షణ అలవడుతుందని, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించి, మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడమే లక్ష్యంగా ప్రభుత్వం గ్రామానికో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసిందని, అందులో భాగంగానే కిట్లను పంపిణీ చేస్తోందని పేర్కొన్నారు. దోమ మండల కేంద్రంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రాజిరెడ్డి యువతకు క్రీడా పరికరాలను ఆయన అందజేసి మాట్లాడారు. క్రీడాకారులు క్రీడా ప్రాంగణాలను



ధారూరు: కుక్కింద జీపీకి క్రీడా సామగ్రిని అందజేస్తున్న ఎంపీపీ విజయలక్ష్మి

సద్వినియోగం చేసుకొని, ఆటల్లో రాణించి, ఉన్నతికి ఎదగాలని సూచించారు. ఇందులో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద్రశేఖర్, ఉపసర్పంచ్ గోపాల్ గౌడ్, వార్డు సభ్యులు ఆంజనేయులు, రమేశ్, రజక సంఘం నాయకులు లక్ష్మణ్, సిద్దు ఉన్నారు.

మర్పల్లిలో..

క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం గ్రామానికో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసిందని, గ్రామీణ యువత మైదానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ జయ సూచించారు. జీపీ ఆవరణలో క్రీడాకారులకు క్రికెట్, వాలీబాల్ కిట్లతో పాటు డంబుల్స్‌ను అందజేశారు. ఇందులో బీఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ మధుకర్, ఉప సర్పంచ్ నర్సింహ్మారెడ్డి, వార్డు సభ్యులు బిచ్చిరెడ్డి, రవి, రవీందర్, యువజన సంఘాల నాయకులు యాదగిరి, రాజేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

ధారూరులో..

యువత చదువుతో పాటు ఆటల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంపీపీ జైదుపల్లి విజయలక్ష్మి అన్నారు. జెడ్పీటీసీ సుజాత, వైస్‌ఎంపీపీ విజయకుమార్‌లతో కలిసి మండలంలోని సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, యువతకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సుజాత, వైస్ ఎంపీపీ విజయకుమార్, ఎంపీఓ షఫీఉల్లా, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బసప్ప, ఏపీఓ సురేష్, సర్పంచులు, జీపీ కార్యదర్శులు ఉన్నారు.



ఒంటికాలిపై నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు

బిల్లుల పెండింగ్‌తో ఇబ్బంది

- కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- మధ్యాహ్న భోజన వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు అలీ

పరిగి: బిల్లుల పెండింగుతో ఇబ్బంది పడుతున్నామని, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు అలీ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఒంటికాలిపై నిరసన వ్యక్తంచేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. జీఓ నంబర్ 8 ప్రకారం పెంచిన జీతాలను ఏరియర్స్‌తో పాటు, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని కోరారు. బీమా సౌకర్యం కల్పించాలన్నారు. బిల్లులు పెండింగు వలన విద్యార్థులకు న్యాయం చేయలేకపోతున్నామని, నాణ్యమైన భోజనం అందించాలంటే నెలనెలా బిల్లులు చెల్లించాలన్నారు. వంట సామగ్రి, రాయితీపై గ్యాస్ అందించాలన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి

కొడంగల్ రూరల్: శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఐ రాములు కోరారు. శుక్రవారం రాత్రి మండల పరిధి చిన్ననందిగామ గ్రామంలో సర్పంచ్ సావిత్రమ్మ అధ్యక్షతన జిల్లా పోలీసు కళా బృందం శాంతి భద్రతలు, మూఢ నమ్మకాలు, సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కల్పించింది. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఆన్‌లైన్ లావాదేవీలు జరిపే సమయంలో జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. బాల కార్మికుల నిర్మూలనకు కృషి చేయాలని, మహిళలను, బాలికలను వేధిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్ఐ రాములు, నాయకులు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి విజయానికి కృషి

మర్పల్లి: కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ గెలుపుకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు, సీనియర్ నాయకులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో మాజీ మంత్రి చేసిన అభివృద్ధి మాత్రమే ఉందని, ఎమ్మెల్యే ఆనంద్ చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఆనంద్‌పై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏఐసీసీ సోనియాగాంధీ హామీ ఇచ్చిన గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింహులు, జిల్లా నాయకులు శంకరయ్యగౌడ్, శేఖర్‌గుప్తా, శ్రీనివాస్‌గుప్తా, సంజీవరెడ్డి, రాములు యాదవ్, రఘుపతిరెడ్డి, మల్లేశ్‌యాదవ్, ప్రభాకర్, విజయ్‌కుమార్, నర్సింహులు యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు రఫీ, లక్ష్మారెడ్డి, సురేశ్, మధు



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్

కర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సలీం, సర్వేశ్, గోపాల్, యూత్ ప్రెసిడెంట్ సాయిబాబ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు నజీరొద్దీన్, బూత్ ఇన్‌చార్జీలు సురేష్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- పట్టణాలతో పల్లెల అనుసంధానికి రహదారుల నిర్మాణం
- ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి

కుల్కచర్ల: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి అన్నారు. శనివారం కుల్కచర్ల మండలం అల్లాపూర్‌లో సర్పంచ్ శివిబాలునాయక్ ఆధ్వర్యంలో జీపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం బొంరెడ్డిపల్లి, చాపలగూడెం, ఈర్లవాగుతండా, కొత్తపల్లి, చాకల్‌పల్లి గ్రామాల్లో బీటీరోడ్లకు భూమిపూజ చేశారు. మహిళలకు బతుకమ్మ కానుకగా చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలను పట్టణాలతో అనుసంధానం చేయడానికి బీటీరోడ్లను నిర్మిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, జెడ్పీటీసీ రాందాస్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శేరిరాం రెడ్డి, చౌడాపూర్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, వైస్‌ఎంపీపీ రాజశేఖర్, రైతుబంధు కమిటీ మండల అధ్యక్షుడు రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ హరికృష్ణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, మండల కోఆప్షన్ సభ్యుడు జుబేర్ అహ్మద్, సొసైటీ డైరెక్టర్ కొండయ్య, తులసీరాం, వెంకటేశ్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలు..

పరిగి: క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. ఆయన నివాసంలో స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేసిన



కుల్కచర్ల: మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి తదితరులు

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. చదువుతో పాటు ఆటలపై ఆసక్తి చూపాలని, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగానే క్రీడా పరికరాలను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. క్రీడాకారులు కిట్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుంచి ఆటల్లో రాణించాలని, తద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు పొందేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయని పేర్కొన్నారు. ఇందులో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌కుమార్, ఎంపీపీ అరవింద్‌రావు, ఎంపీడీఓ శేషగిరిశర్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, ప్రవీణ్‌రెడ్డి సర్పంచ్‌లు, ఎంపీటీసీ నాయకులు ఉన్నారు.



పరిగి: క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

సీసీరోడ్డు ప్రారంభం

పట్టణ కేంద్రం 7వ వార్డులో రూ.5లక్షల నిధులతో సీసీరోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. పట్టణ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని చెప్పారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

దోమ: సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని జెడ్పీటీసీ నాగిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బొంపల్లి గ్రామానికి చెందిన అబ్దుల్ పర్వేస్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ బాధిత కుటుంబానికి సీఎం సహాయనిధి కింద రూ.లక్ష చెక్కును మంజూరు చేయించి, శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇందులో వైస్ ఎంపీపీ మల్లేశం, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి, బొంపల్లి ఎంపీటీసీ రాఘపురం రాములు, ఉపసర్పంచ్ రఫిక్ పాష, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపాల్, యూత్ అధ్యక్షుడు మశ్చేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు షఫీ, పవన్



సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న జెడ్పీటీసీ నాగిరెడ్డి

యాదవ్, రియాజ్‌ఖాన్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

కుల్కచర్ల: 13 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నా సమయానికి వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నామని ఈ-పంచాయతీ వింగ్ మండల కోఆర్డినేటర్ రాజశేఖర్ అన్నారు. ఈ మేరకు శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఇంత కాలంగా పనిచేస్తున్నా ఉద్యోగ భద్రత లేదని పేర్కొన్నారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే.. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

రాగికోసం కేబుల్ వైర్లు, మోటర్లు అపహరణ

మొయినాబాద్‌రూరల్: కనకమామిడి గ్రామంలో వ్యవసాయ బావుల వద్ద కరెంటు మోటర్లు, కేబుల్ వైర్లు, బోరు మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి రాగి దొంగతనం చేస్తున్నారని రైతులు తెలిపారు. శుక్రవారం రాత్రి కనకమామిడి గ్రామానికి చెందిన పోలీస్ సంగారెడ్డి వ్యవసాయ బావి వద్ద 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులకొట్టి అందులోని రాగి వైర్లను దొంగలిస్తున్నారన్నారు. రెండు నెలల నుంచి ఇలా వరుస దొంగతనాలు జరుగుతున్నాయని గోవింద్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చంద్రారెడ్డి తదితరులు వాపోయారు.

తాండూరు టికెట్ కేఎల్‌ఆర్‌కు..

- పరిగి టికెట్ మనోహర్‌రెడ్డికి కేటాయించాలి
- పీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ జాదవ్

తాండూరు: కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తాండూరు అసెంబ్లీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే పేరును ప్రకటించాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ జాదవ్ కోరారు. శనివారం పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు హబీబ్‌లాల, నాయకులతో కలిసి కేఎల్ ఆర్ పేరును ప్రకటించాలని కోరుతూ అధిష్టాన నేతలకు అందించే లేఖను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన నేతలకు టికెట్ ఇవ్వొద్దని, తాండూరు టికెట్‌ను రమేష్ మహరాజ్ ఇచ్చినా ఆయన గెలుపుకోసం పని చేస్తామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డి పార్టీలో చేరడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. మనోహర్‌రెడ్డికి పరిగి అసెంబ్లీ స్థానం ఇచ్చి, మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డిని పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయిస్తే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అధిష్టాన నేతలకు సూచిస్తామన్నారు. ప్రస్తుతం తాండూరులో కాంగ్రెస్ అభ్యర్థిగా కేఎల్ఆర్ పేరు ప్రజల్లోకి చేరిందని, ఇలాంటి సమయంలో పార్టీ శ్రేణులను, ప్రజలను గందరగోళంలోకి నెట్టడం సరికాదన్నారు. కార్యక్రమంలో



సమావేశంలో మాట్లాడుతున్న ధారాసింగ్‌జాదవ్

మున్సిపల్ మాజీ చైర్మన్ అలీం, బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు ఉత్తమ్‌చంద్, పట్టణ అధ్యక్షుడు హబీబ్ లాల, నాయకులు జనార్దన్‌రెడ్డి, రాము, బీంశంకర్ తదితరులు ఉన్నారు.

కేఎల్‌ఆర్‌కే ఇవ్వాలి

యాలాల: టీపీసీసీ ఉపాధ్యక్షుడు, సీనియర్ నాయకుడు రమేష్ మహరాజ్ బలపరిచిన అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికే పార్టీ టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ తరఫున తీర్మానం చేసినట్లు తెలిపారు. ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన నేతలకు టికెట్ ఇస్తే, ఇంతకు ముందులా మోసపోతామని పేర్కొన్నారు. ఇందులో పార్టీ మండల మాజీ అధ్యక్షుడు గురురాజ్ జోషి, బీసీసెల్ మండల అధ్యక్షుడు అమృతయ్య, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ



చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ వసంత తదితరులు

మోమిన్‌పేట: కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పండుగలు జరుపుకోవాలని ఎంపీపీ వసంత అన్నారు. శుక్రవారం మండల పరిధి గోవిందాపూర్, బూర్గుపల్లి గ్రామాల్లో నూతన పంచాయతీ భవనాలను ప్రారంభించారు. అనంతరం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రభుత్వం అన్ని పండుగలకు కానుకలు పంపిణీ చేస్తోందని, అందులో భాగంగానే.. రంజాన్, క్రిస్మస్‌తో పాటు బతుకమ్మ పండగకు దుస్తులు అందజేస్తుందని పేర్కొన్నారు. ఇందులో సర్పంచులు ఆశమ్మ, సంగమ్మ, డీపీఓ తరుణ్‌కుమార్, ఎంపీడీఓ శైలజారెడ్డి, ఎంపీఓ యాదగిరి, ఎఎంసీ చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్, బీఆర్ఎస్ మండల యువత అధ్యక్షుడు తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

● నేడు ఐలమ్మ విగ్రహావిష్కరణ

పరిగి: పట్టణ కేంద్రంలో ఆదివారం చాకలి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరించనున్నట్లు రజక సంఘం నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి రానున్నారని, బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

● కేటీఆర్ సహకారంతో అభివృద్ధి

వికారాబాద్ అర్బన్: వికారాబాద్ మున్సిపల్ పరిధి వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ సహకారంతో వికారాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సురేశ్, చందర్ నాయక్, సుధాకర్ రెడ్డి, నాయకులు లక్ష్మణ్, అశోక్, సురేశ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్ మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● స్టీల్ బ్యాంకు ప్రారంభం

వికారాబాద్ అర్బన్: వికారాబాద్ పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి పట్టణ ప్రజలందరూ సహకరించాలని వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల కోరారు. శనివారం మున్సిపల్ మెప్మా విభాగం తరపున ఏర్పాటు చేసిన వికారాబాద్ స్టీల్ బ్యాంకును ఆమె ప్రారంభించారు. అనంతరం మంజుల మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం అత్యంత ప్రమాదకరమన్నారు. పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చడానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మెప్మా టీఎంసీ వెంకటేశ్, పీడీ డీఎంసీ రవి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేశ్ కుమార్, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కొడంగల్ రూరల్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వంట ఏజెన్సీ మహిళలు సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిరసనలు వ్యక్తం చేస్తూ.. పెండింగ్ బిల్లులు చెల్లించాలని, పెంచిన వేతనాలను అందించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26వేలు అందించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదబీమా సౌకర్యం కల్పిస్తూ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఇందులో సీఐటీయూ నాయకులు చంద్రయ్య, మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు లక్ష్మి, అంజమ్మ, సత్యమ్మ, పద్మమ్మ, వెంకటమ్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్.. రైతువ్యతిరేక ప్రభుత్వం

- కేసీఆర్ పాలనలో రాయితీలకు మంగళం
- డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి

కుల్కచర్ల: బీఆర్ఎస్ ప్రభుత్వం రైతువ్యతిరేక ప్రభుత్వమని డీసీసీ ఉపాధ్యక్షుడు బొలుసాని భీంరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం రైతులు వేరుశెనగ విత్తనాలు వేయాల్సి ఉండగా.. వారికి సబ్సిడీ ఇవ్వాల్సిన ప్రభుత్వం.. కనీసం ఆ విత్తనాలు నాణ్యమైనవి అందుబాటులో ఉంచడంలో విఫలమైందని ఆరోపించారు. కేసీఆర్ సర్కారు ఏర్పడిన నాటి నుంచి వ్యవసాయ పనిముట్లు, స్ప్రింకర్లు తదితర వాటి పంపిణీని పూర్తిగా ప్రైవేటు పరం చేసిందని విమర్శించారు. దీని వలన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కాలానికి అనుగుణంగా రైతులకు నాణ్యమైన విత్తనాలు అం



కుల్కచర్ల: మాట్లాడుతున్న భీంరెడ్డి

దించడంతో పాటు, సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో పార్టీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, కృష్ణయ్య ఉన్నారు.

గెలుపు ఖాయం

బంట్వారం: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆ పార్టీ కోట్‌పల్లి మండల అధ్యక్షుడు నర్సింగ్ నాయక్ ధీమా వ్యక్తంచేశారు. కొత్తపల్లి గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి గ్యారంటీ స్కీంల గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్పా.. బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా చేసిందేమీ లేదన్నారు. ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన కేసీఆర్ మాయ మాటలకు మరోసారి నమ్మి మోసపోవద్దన్నారు. పార్టీ సీనియర్ నాయకుడు ఏసయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆనంద్ ఉన్నారు.